## ః ధనుర్మాసోత్సవమ్ ః శ్రీ ఆండాళ్ శ్రీవ్రత సంకీర్తనలు ః

ః రచన : శ్రీమతి తెలికిచర్ల కందాడై సీతమ్మ గారు – 07.01.2022 ః

ః సంగీతం : శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్, ఆస్థాన విద్వాంసులు, తి.తి.దే. ః

ః గానం : శ్రీమతి జి. లావణ్య బృందం, శ్రీ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు, తి.తి.దే. ః

**01.** పల్లవి :

అనుమానించెదవేల । అతి గాంభీర్యము తోడ । ఆదరింపగ రావేల ॥
అనుమానించెదవేల । అతి గాంభీర్యము తోడ । ఆదరింపగ రావేల ॥
॥ అనుమానించెదవేల ॥

**02.** చరణం :

వనగిరి గుహలలో వాటముగ నిదురించు ।
ఘనతర సింహము కలిగి మెలకువనెంతో ।
కనులనగ్ని జ్వలించు కాంతితో । తనువు రోమము గగుర్పొడువగ ।
తన్ని గర్జనజేసి బయటికి । జనెడు రీతిని లేచిరమ్మా ॥
॥ అనుమానించెదవేల ॥

**03.** చరణం :

సారతరజ్ఞాన సారసదళ నేత్ర ।
మెరయు సింహాసనము దరికి విజయము జేసి ।
పరమ దాసులమైన మాదగు । పని విచారణ చేసి కృపతో ।
చరణ సేవ యొసంగుమా హరి । చేరి నిను ప్రార్థింతుమయ్యా ॥
॥ అనుమానించెదవేల ॥

\- - -